## అయ్యోపాపం అసలైన తెలుగుదేశం నాయకులు



**బుచ్చి నవంబర్ 23 ప్రభాతవార్త** 1982లో దివంగత నేత నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థా పించారు.1982 మార్చి 29 వ తేదిన అలివేలి మంగా పురంలో పెద్ద సభను ఏర్పాటు చేశారు.ఆ సమయంలో బుచ్చిరెడ్డిపాళెం నుండి కొంతమంది ఆ సభకు వెళ్లారు. తెలుగుదేశం పార్టీ జెండాను చూస్తు నేటికి ప్రాణాలు ఇచ్చే నాయకులున్నారు. తెలుగుదేశం పార్టీకి మొట్టమొదట సైకిల్ గుర్తును నందమూరి తారకరామారావుకి ప్రతిపాదిం చిం ది.దివంగత నేత బెజవాడ పాపిరెడ్డి. రాజకీయ ఉద్దం డులు బెజవాడ పాపిరెడ్డి ఎన్‌టిఆర్ తరువాత అంతటి పాత్రను పోషించారు. కోవూరు నియోజకర్గం టిడిపి కంచుకోట.ఓజవాద ఓబుల్‌రెడ్డి తుది శ్వాస విడిచే వరకు తెలుగుదేశం పార్టీలోనే ఉన్నారు. కాలానుగుణంగా ఎమ్మెల్యే స్దాయిలోనాయకులు మాత్రం పార్టీలు మారారు.సెకండ్ క్యాడర్ నాయకులు,కార్యకర్తలు పార్టీని వీడిన దాఖలాలు లేవు. తెలుగుదేశం జెండా ను చూస్తే టిడిపినాయకులకు వల్లమాలిన అభిమానం.వైసిపి అధికారంలో ఉన్న సమయంలో ఆపార్టీని ఎదరించి ఎన్నో పోరాటాలు చేశారు.గతంలో వీరికి పోలంరెడ్డి నాయకత్వం వహించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల సమయంలో జరిగిన మార్పులలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెరపైకి వచ్చారు. ఆమెతో పాటు నియోజకవర్గంలో ఉన్న వైసిపి క్యాడర్ చాలా మంది టిడిపిలో చేరారు. పార్టీ కి పెనుతుఫాన్‌లాగా గాలి వీచింది. పార్టీ అధికారంలోకి వచ్చింది.ప్రస్తుత పరిస్థితులలో వైసిపి నుండి వచ్చిన నేతలే ఆదిపత్యం వహిస్తున్నారని మాకు సరైన గుర్తింపు లేదని టిడిపినాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.నామినేటెడ్ పదవులలో అయినా అసలైన తెలుగుదేశం నాయకులకు సరైనా న్యాయంజరుగుతుందా! అని పలువురు చెవులు కొరకుంటున్నారు.

## ఏరక్కపోయి వచ్చి.... ఇరుక్కో పోయాను

### భయటపడ్డానురా బాబు..



**కలువాయి నవంబర్ 23 ప్రభావార్త** కలువాయిలోని ఓ కుక్క ఆహారం కోసం కాళీ డబ్బాలో తలపెట్టి గా డబ్బాలో తల ఇరుక్కొనిపోయింది.రెండో రోజులు నీరు,ఆహారం లేక,డబ్బాలో నుండి తలకాయ రాక కుక్క నానా అవస్దలు పడుతోంది.ఈక్రమంలో స్పందించిన కార్యదర్శి సుధాకర్ సిబ్బందితో శునకం ముకానికి ఉన్న డాబ్బా తొలగించడంతో ఆ కుక్క ఊపిరి పీల్చుకుంది. ఏరక్క పోయి వచ్చి.... ఇరుక్కోపోయాను.... భయటపడ్డానురా బాబు అంటు పరు గులు తీసింది. అందరు శభాష్ సుధాకర్ అని కార్యదర్శిని అభినందించారు.

## డిసెంబర్ 8న నీటి సంఘాల ఎన్నికలు

**కోవూరు, నవంబం23 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా సాగునీటి సంఘాల ఎన్నికలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. గుంటూరు , తూర్పు గోదావరి జిల్లాలో పట్టభద్రుల ఎన్నికలు ఉండడం, దీనికి తోడు అసెంబ్లీ సమావేశాలు జరగడంతో నవంబర్ 23న నిర్వహించనున్న ఈ ఎన్నికలను డిసెంబర్ 8వ తేదిన నిర్వహించేలా చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఎన్నికలు సంబంధించి అధికారులకు, సిబ్బందికి ఒక దశ శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది. కోవూరు మండలానికి సంబంధించి కోవూరు, పాటూరు, ఇనమడుగు గ్రామాల్లో సాగునీటి సంఘాలు ఉన్నాయి. వీటికి సంబంధించి తహసీల్దార్ కార్యాలయప్రాంగణంలో ఓటరు లిస్టులు కూడా ప్రకటించడం జరిగింది. దీంతో ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్న రైతులు తాము నీటి తీరువా బకాయిలు లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు. నోటీస్ బోర్డుల్లో ఎలక్షన్‌లో పోటీ చేసే వారి అర్హత, వివరాలను కూడా నమోదు చేశారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఆరు నెలల తర్వాత ప్రస్తుతం ఈ సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగడంతో ప్రస్తుతం స్తబ్దుగా ఉన్న గ్రామాల్లో ఈ ఎన్నికల పుణ్యమా అంటూ రైతుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.

## పారిశుద్ధ్య వాహనాలపై నిర్లక్ష్యం ప్రభుత్వ నిధులు వృదా



**కలువాయి నవంబర్ 23ప్రభాతవార్త** కలువాయి మేజర్ పంచాయితీలోని పారి శుద్ధ్య వాహనాలను నిరుపయోగంగా వదిలివేయడంతో వాటిపై నర్లక్ష్యం ఏమి టు అంటు సొసైటీ మాజీ అధ్యక్షులు చ ల్లా విశ్వనాథ్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశా రు. స్థానిక పంచాయితీ కార్యాలయం లోని నిరుపయోగంలో ఉన్న పారిశుద్ధ్య మూడు చక్రాల వాహనాలు,అదే విధంగా పారిశుధ్య మోటర్ వాహనంను వాడుకలో లేకుండా శిధిలావస్థకు చేరుకోవడంతో సంబంధిత అధికారు వాటిపై అశ్రద్ద చేయడం ఎంతవరకు సబబు అంటు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం లో పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో ఇంటింటికి చెత్త బుట్టలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం ఏర్పాటు చేయగా ఇంత వరకు అవి వాడుకలో లేకపోవడం సంబంధిత విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన పేర్కున్నారు.

## సీనియర్ బాల,బాలికల కబడిపోటీలకు ఎంపికలు

**కావలిరూరల్, నవంబర్23 ప్రభాతవార్త** ఉమ్మడి నెల్లూరుజిల్లా కబడి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన నెల్లూరుజిల్లా సీనియర్ కబడి పురుషులు, మహిళల జట్టు ఎంపికలు కావలి మినిస్టేడియం ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు గద్దె వెంకటేశ్వర్లు, సెక్రెటరి వి.శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరి ఆర్.కృష్ణమూర్తి తెలియచేశారు. ఎంపికకాబడిన జట్టు ప్రకాశంజిల్లా సంతనూతలపాడులో నిర్వహిస్తున్నటువంటి 71వ సీనియర్ కబడి స్టేట్‌మీట్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని తెలియచేశారు. వివరములకొరకు 9440503548, 9298950860 సెల్‌నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## పేపర్లవారిపాలెంలో అక్రమ మద్యంబాటిళ్లు పట్టివేత

**కావలి, నవంబర్23 ప్రభాతవార్త** కావలి రూరల్‌మండలం చలంచర్ల పంచాయితి పేపర్లవారిపాలెంలో చట్టవిరుద్ధంగా మద్యంబాటిళ్లు అమ్ముతున్నారన్నపై శనివారం కావలి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ యస్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది పలుచోట్ల దాడులు నిర్వహించారు. చట్టవిరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులదగ్గర 18 మద్యంబాటిళ్లను పట్టుకున్నారు. ఆ వ్యక్తులిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. మొగిలిగుంటపల్లి మాల్యాద్రి వద్ద 10 మద్యం బాటిళ్లు, ఎర్రబొల్లి కల్యాణ్‌వద్ద 8 మద్యంబాటిళ్లు మొత్తం కలిపి 18 మద్యంబాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శనీశ్వరునికి ప్రత్యేక పూజలు

**విడవలూరు, నవంబర్ 23, ప్రభాతవార్త** ముదివర్తి పెన్నానది తీరాన వె లిసియున్న శని చక్రవర్తికి శనివారం పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకం, అర్చన, రాహు కేతువులకు పూజ, హోమాలు అతి వైభవంగా చేశారు. పరిసర ప్రాంతాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ వ్యవస్థాపకులు పరమేశ్వర రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పాల్గొన్నారు.

## సభ్యత్వం నమోదు చేసుకోవాలి

**లింగసముద్రం, నవంబర్ 23, ప్రభాతవార్త** టీడీపీ సభ్యత్వం కార్యక్రమాన్ని లింగసముద్రంలో మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య ఆధ్వర్యంలో విజయవంతంగా జరుగుతుంది. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కందుకూరు ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతం చేసినట్లు చెప్పారు. పంచాయితీలో ఈపాటికి ఈ సభ్యత్వాలు పూర్తయినట్లు తెలిపారు. ఇంకా సభ్యత్వాలు చేసుకునేవారు ఉన్నారు. పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం సభ్యత్వ కార్యక్రమాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని అన్నారు. ఇంకా మండలంల్లో అన్ని గ్రామ పంచాయితీల్లో గాని సభ్యత్వం తీసుకుని కార్యకర్తలు వెంటనే పార్టీ సభ్యత్వం తీసుకోవాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కార్యకర్తలను అందరూ సభ్యత్వం తీసుకునేలా కృషి చేయాలని కోరారు.

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి



**బిట్రగుంట, నవంబర్23 ప్రభాతవార్త** బోగోలుమండలం అల్లిమడుగు గ్రామంలో శుక్రవారం రాత్రి బచ్చు కృపానందం (65) అనుమానాస్ప దస్థితిలో మృతిచెందారు. కృపానందం కాలువకోసిలో మృతిచెందడంతో ఈ విషయాన్ని శనివారం ఉదయం గ్రామస్తులు కుటుంబసభ్యులకు తెలుపగా కృపానందం మృతిపై అనుమానాలు ఉన్నాయని బిట్రగుంట పోలీసులకు కుటుంబసభ్యులు ఫిర్యాదు అందించడంతో కేసునమోదుచేసి యస్ఐ బోజ్య దర్యాప్తు చేస్తున్నారు.

## బాల్య వివాహాలపై తల్లులకు అవగాహన



**బిట్రగుంట, నవంబర్23 ప్రభాతవార్త** బోగోలు మం డలం ముంగమూరు -1 అంగన్‌వాడి కేంద్రంనందు బాల్యవివాహాలపై కావలి ఐసిడియస్‌సిడిపిఓ సౌజన్య తల్లులకు అవగాహన కల్పిం చారు. బాల్యవి వాహాలు చట్టరిత్యా నేరమని పలు అంశాలగురించి చట్టాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో యంపిటిసి కె.లలితమ్మ, సూపర్‌వైజర్ కోటేశ్వరి, అంగన్‌వాడికార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## ముసునూరు జగనన్న లేఔట్లో వ్యక్తి అనుమానాస్పద మృతి



**కావలి, నవంబర్23 ప్రభాతవార్త** కావలి మున్సిపాలిటి పరిధిలోని ముసునూరు మెగాలేఔట్ జగనన్న కాలనీలో అనుమానాస్పదస్థితిలో శాంతికుమార్ మృతిచెందారు. ఈ వ్యక్తిది హత్య లేక ఆత్మహత్యా అన్న అనుమానాలు రేకెత్తి స్తున్నాయి. సంఘటన ప్రదేశానికి కావలి డిఎస్పి పి.శ్రీధర్, రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వరరావు, పోలీసుసిబ్బంది వెళ్లారు. జగనన్న మెగాలేఔట్‌లోని ఒక ఇంట్లోకి ముసు నూరు అట్టల ఫ్యాక్టరివద్ద నివసిస్తున్న శాంతికుమార్ ఒక మహిళతో అక్కడికి వెళ్లినట్లు చెబుతున్నారు. వీరిద్దరిమద్య అక్రమసంబంధం ఉన్నవాదన వినిపిస్తున్నారు. శాంతికు మార్, అతనితోవచ్చిన మహిళకు వేరేవారితో వివాహాలు కూడా అయ్యాయి. వీరిద్దరూ అక్రమసంబంధం పెట్టుకు న్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి దేహంమీద ఉన్న రక్తపు మరకలుపై పోలీసులు విచారిస్తున్నారు. పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు శనివారం పలువురిని విచారించడంలో నిమగ్నమయ్యారు.

## కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి : ఎస్పీ



**కందుకూరు, నవంబర్ 23, ప్రభాతవార్త** కందుకూరు డీఎస్పీ కార్యాలయం, కందుకూరు టౌన్, రూరల్, ఉలవపాడు, వివిపాలెం పోలీసు స్టేషన్‌లను శనివారం జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ సందర్శించారు. కందుకూరు సబ్ డివిజన్ ఆఫీసు,కందుకూరు టౌన్, రూరల్, ఉలవపాడు స్టేషన్‌ల పరిధిలోని గ్రేవ్ కేసుల రికార్డులు పరిశీలించారు. పోలీసు స్టేషన్స్ మ్యాప్, చార్ట్‌ను, స్టేషన్ పరిధిలో ఉన్న పరిస్థితులు, శిధిలావస్థలో ఉన్న వాహనాలను పరిశీలించి కోర్టు అనుమతితో వేలం వేయాలని ఆదేశాలు ఇచ్చారు. పోలీసు సిబ్బంది, అధికారుల సంక్షేమం, సమస్యలపై ఆరా తీశారు. ఎస్సీ,ఎస్టీ,పోస్కో, హత్య, లైంగిక, వరకట్న వేదింపుల కేసులపై పలు సూచనలు చేసి అలసత్వం లేకుండా దర్యాప్తు వేగవంతం చేయలని ఆదేశాలు జారీ చేశారు. నిందితులకు కోర్టులో కఠిన శిక్షలు పడాలన్నారు. హైవేపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. సైన్‌బోర్డ్స్ ఏర్పాటు చేసి ప్రమాదాలను తగ్గించాలన్నారు. ప్రత్యేక బృందాలతో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై దృష్టి సారించాలన్నారు. నేరాల నియంత్రణకు రౌడీ షీటర్స్, పాత నేరస్తులపై నిఘా ఉంచి వారికి తప్పక కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. గ్రామాలను సందర్శించి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని, స్కూల్స్, కళాశాలలో క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, సైబర్ నేరాలు, చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. పోలీసు స్టేషన్ సిబ్బంది యొక్క యోగక్షేమాలు అడిగి, ఏమైనా సమస్యలు ఉన్నాయా, వారి యొక్క గ్రీవెన్స్‌ను అడిగి, విధుల పట్ల అలసత్వం వహించవద్దని, నిబద్దత కలిగి విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాసరావు, సంబంధిత సబ్ డివిజన్ అధికారులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రియాంకా గాంధీ వయనాడ్ ఎంపీగా 4లక్షల ఓట్లకు పైగా మెజార్టీతో

### అఖండ విజయం సాధించడం అభినందనీయం

**ఉలవపాడు, నవంబర్ 23, ప్రభాతవార్త** ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చిన తరువాత మొదటిగా వయనాడ్ లోక సభ ఉప ఎన్నికల్లో పోటీ చేసి 4లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలుపొందడం దేశంలో ఉన్న కాంగ్రెస్ శ్రేణులకు నూతన బలాన్ని ఉత్తేజాన్ని ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం పాల్ విజయ్ కుమార్ అన్నారు. శనివారం ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండ్లో మెజార్టీ తో కొనసాగిన ప్రియాంక గాంధీ తన అన్న వయనాడ్ మాజీ ఎంపీ రాహుల్ గాంధీ కన్న ఎక్కువ మెజార్టీతో గెలుపొందడం దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికి ఎంతో ఆదరణ ఉందని చెప్పడానికి నిదర్శమని పాల్ అన్నారు. రానున్న రోజుల్లో ప్రతి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవం పొంది రాహుల్ గాంధీని ప్రధానిని చేయటానికి అన్ని వర్గాల ప్రజలు సంసిద్ధులై ఉన్నారని తెలిపారు. గత పది సంవత్సరాలకు పైగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనకు అన్ని వర్గాల ప్రజలు విసుగెత్తి పోయారని పాల్ అన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, నూతనంగా ఎంపీగా ఎన్నుకోబడిన ప్రియాంక గాంధీ, ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజ్యసభ, లోకసభలలో తమ వాణిని సమర్ధవంతంగా వినిపించి రాజ్యాంగాన్ని పరిరక్షిస్తారని ప్రజాస్వామ్యాన్ని కాపాడతారని పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం పాల్ విజయ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## సంపూర్ణ ఆరోగ్యభీమా పథకం సర్వఃను సద్వినియోగం చేసుకోండి

**నెల్లూరు,నవంబరు23 ప్రభాతవార్త-విద్య** దేశంలో ఆరోగ్యభీమా సరిగ్గా చేసుకోనివారి కోసం తమ సంస్ద ప్రత్యేకంగా దృష్ఠిసారించటం జరిగిందని, వారి అభ్యున్నతి కోసం సర్వఃను విడుదల చేయటం జరిగిందని మణిపాల్‌నిగ్నా ఆరోగ్యభీమా సంస్ద ఎండి , సిఈఓ ప్రసూన్ సిక్దర్ తెలిపారు. శనివారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు దేశ ప్రజల ఆరోగ్య బద్రత కోసం తమ సంస్ద మూడురకాల పదకాలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. సర్వః, సర్వఃప్రధం, సర్వఃఉత్తమ్ పేరిటి ఇవి అందుబాటులో ఉంటాయన్నారు. ఇందులో వివిధ క్యాటగిరీలనుబట్టి క్లైమ్స్ చేయ టం జరుగుతుందన్నారు. ప్రజలకు పూర్తి ఆరోగ్య భీమాను అందించటమే తమ లక్ష్యమన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలను అన్నింటినికి ఇది చక్కటి పరిష్కారమన్నారు. ఈ పాలసీ వలన ప్రజలువారి కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదన్నారు.ఈ బీమాను స్వీకిరించిన వారికి మరిన్ని రకాల ప్రయోజనాలను కూడా తాము అందిస్తునా న్నమని, తెలిపారు. ఆరోగ్యబీమా తీసుకోలేని వారికి కూడా అత్యల్ప ధరల్లో తమ బీమా సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. తక్షణ క్లైం, మెరుగైన సౌకర్యాలుతమ ప్రత్యేకతలని అందరూ తమను ఆదరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంస్ద ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 150గంటల్లో ఫ్యాక్టరీ నిర్మాణ సవాల్లు స్వీకరించిన ఈ ప్యాక్

**నెల్లూరు,నవంబరు23 ప్రభాతవార్త-విద్య** కేవలం 150 గంటల్లో దేశంలోనే వేగవంతంగా ఫ్యాక్టరీ నిరా ్మణ సవాళ్లనుతమ సంస్ద స్వీకరించటం జరిగిందని ఈ ప్యాక్ ప్రీఫ్యాబ్ ఎండి సంజయ్ సింఘానియా పేర్కొన్నారు. శనివారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు వివిధ పరిశ్రమలకు సబందించిన అన్నీ సవాళ్లను స్వీకరించి అధునాతన సాంకేతికతో అత్యంత వేగవంతగా వారికి భవన నిర్మాణాలను చేయటమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ 150 గంటల ప్రాజెక్టును మూడు విభాగాలుగా విభజించామని, మెదటి దశలో ప్రధమిక నిర్మాణం, ముందుగా నిర్మించిన భాగాలతో ఏర్పాటుచేయటం జరుగుతుందన్నారు. రెండవ దశలో రూఫింగ్ పూర్తిచేయటం, మూడవ దశలో క్లాడింగ్, ఇంటీరియర్, ఫినిషింగ్ లను పూర్తిచేయటం జరుగుతుందన్నారు. దాదాపు 151000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు ఉందని, తమ అత్యుత్తమ టెక్నాలజీతోఈ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తిచేసేందకు కృషిచేస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని చాలెంచ్‌లు స్వీకరించేందుకు తాము సిద్దంగా ఉన్నామని ఆయన ప్రకటించారు. సంస్ద ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పొడపాటి తేజస్వినికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**కందుకూరు, నవంబర్ 23, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన పొడపాటి తేజస్వినిని వారి కార్యాలయంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పల్లిపాడులో ఉచిత పశువైద్యశిబిరం



**ఇందుకూరుపేట, నవంబర్ 23, ప్రభాత వార్త** ఉచిత పశువైద్యశిబిరం పశుసంవర్ధక శాఖ, స్వర్ణభారత్ ట్రస్టు మండవ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఇందుకూరుపేట మం డలం పల్లిపాడు గ్రామం నందు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాంతీయ పశువైద్యశాఖ ఏడీ డాక్టర్ బి.మురళీకృష్ణ మాట్లాడుతూ 22 ఎదకురాని పశువులకు, 11 తిరిగికట్టు పశు వులకు, 9 గర్భ సంబంధిత వ్యాధి కలిగిన పశువులకు, 9 పశువులకు చూడి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందన్నారు. 45 లేగదూడలకు డెవర్మింగ్ చేసినట్లు చెప్పారు. పశువుల్లో బ్రూసెల్లోసిస్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. బ్రూసెల్లా వ్యాధి నివారణ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారతి ట్రస్టు మండవ ఫౌండేషన్ డాక్టర్ శ్రీనివాస నాయుడు, ముదివర్తిపాలెం డాక్టర్ కే.హరిబాబు, ఎంపీపాలెం, పశువైద్య సిబ్బంది జీవీ సునీత, ఏహెచ్ఏలు జస్వంత్, మౌనిక, గోపాల్ మిత్ర షేక్ సలాం, డీఈఓ శ్రీను, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మత్స్యకార కుటుంబానికి ఎమ్మెల్యే సహాయం



విడవలూరు, నవంబర్ 23 ప్రభాతవార్త మండల ఊటుకూరు పెదపాలెం గ్రామంలో రెండు రోజుల క్రితం జరిగిన గ్యాస్ సిలిండర్ లీక్ అగ్నికి ఆహుతైన కుటుంబానికి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి 10వేలు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. అలాగే విడవలూరు హెచ్.పీ గ్యాస్ యాజ మాన్యం గ్యాస్ పొయ్యి,ఒకసిలిండర్ ఉచితం గా అందజేశారు. బాధితులు పాపం గారి నాగరాజు, సుజాతమ్మ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మీనం గారి బాబు, వీఆర్వో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక దారి లేక శవంతో అగచాట్లు

### - శవంతో గిరిజనులకు కష్టాలు



**విడవలూరు, నవంబర్ 23, ప్రభాతవార్త** మండలం వరిణి పంచాయతీ వీరారెడ్డి పాలెం గ్రామం గిరిజన కాలనీ ప్రజలు స్మశాన వా టికకు దారి లేక శవంతో అష్ట కష్టాలు పడుతున్నామని గిరిజనులు వా పోయారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కాలువ గట్టుపై ఉన్న దారిని అక్రమ దారులు ఆక్రమించుకుని స్మశాన వాటికకు పోవడానికి ఈ దారి లేకుండా చేశారు. బ్రతికిన వాళ్ళకి కష్టాలే మృతి చెందిన శవాన్ని పూడ్చడానికి కూడా కష్టాలు పడే దౌర్భాగ్య పరిస్థితి గిరిజన కుటుంబాలకే దక్కిందని ఆవేదన చెందారు. కోవూరు ఎమ్మెల్యే స్మశాన వాటిక దారిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



**కొడవలూరు (విడవలూరు), నవంబర్ 23, ప్రభాతవార్త** మండలం యల్లాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీడీవో సు బ్బారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ పరిధిలో ఉన్న గ్రామ ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గు రించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నా మన్నారు.వైద్యశాలకు వచ్చే రోగులకు అన్ని రకముల పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూ చించారు. వైద్యశాలలో పరిసరాలు, గదులు, పరికరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని సలహాలు ఇచ్చారు. అనంతరమందులు, రికార్డులను తనిఖీ చేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్దన్ రావు, అసిస్టెంట్ ఎక్స టెన్షన్ అధికారి కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మాల్యాద్రి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## మహాగర్జన బహిరంగసభకు తరలిరండి-రామారావు

**వలేటివారిపాలెం నవంబరు 23, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ మాలల నిర్వహించే మహాగర్జన బహిరంగ సభకు మాలజనమంతా బారీగా తరలి రావాలని బడేవారిపాలెం నివాసి మాల మహానాడు నేత పి.విజయరామారావు పిలుపునిచ్చారు. ఈ నెల 25న కందుకూరులో జరిగే ఈ సభకు ప్రముఖ మాలమహానాడు సంఘనేతలు జూపూడి ప్రభాకరరావుతోపాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.ఈ బహిరంగసభలో ఎస్సీ వర్గీకరణ వలన మాలలకు జరిగే కష్టనష్టాలపై ప్రభుత్వాలతోపాటు న్యాయస్దానాలకు కనువిప్పు కలిగనుందని ఆయన పేరొ ్కన్నారు.

## బాల్య వివాహాల అనర్దాలపై అవగాహన

**ఉలవపాడు, నవంబర్ 23, ప్రభాతవార్త** బాల్య వివాహాలపై విద్యార్థులకు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ, నాగలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో శనివారం జీవీఎస్ఎం గవర్నమెంట్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంజమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసినా , ప్రోత్సహించినా సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల మహిళల్లో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. బాల్య వివాహాలు తల్లికి బిడ్డకు శ్రేయస్కరం కాదని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు ఉంటాయని చెప్పారు. అనంతరం సూపర్‌వైజర్ నాగలక్ష్మి మాట్లాడుతూ 18 సంవత్సరాల బాలికకు 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మైనర్ బాలికను వివాహం చేసుకుని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్సో చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని తెలిపారు. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్య వివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్‌లైన్ నెంబర్‌ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. బాల్య వివాహం నేరం చట్ట ప్రకారం శిక్షార్హులు, బాల్య వివాహం చేసిన చేసుకున్న ప్రోత్సహించిన రెండేళ్ల జైలు, లక్ష జరిమాన అనే నినాదంతో బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్ మాస్టర్ శివ నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు ఫణిరాజ్, అంగన్‌వాడీ టీచర్స్ షేక్ సుల్తాన్‌బి, వెంకట రమణమ్మ, కోటేశ్వరరావు తదితులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో మహిళ మృతి



**కావలి, నవంబర్23 ప్రభాతవార్త** కావలి పట్టణ ట్రంకురోడ్డు పొట్టిశ్రీరాములు సెంటర్‌లో శనివారం జరిగిన రోడ్డుప్రమాదంలో గద్దె లక్ష్మమ్మ (43) అక్కడికక్కడే మృతిచెందారు. కావలి పట్టణ రవినర్సి ంగ్‌హోమ్‌లో ఆయాగా పనిచేస్తున్న లక్ష్మమ్మ రోడ్డుదాటుతుండగా లారీ ఢీ కొనింది. అక్కడికక్కడే మృతిచెందింది. గుడ్లూరుకు చెందిన లక్ష్మమ్మ ఇంటికి వెళుతూ రోడ్డుప్రమాదంలో చిక్కుకుని మరణించింది. పట్టణ నడిబొడ్డున రౌండ్‌దిక్లాక్ జనంరద్దీగాఉన్న ఈ సెంటర్‌లో లారీకింద మహిళపడి మృతిచెందడంపట్ల ప్రజలకు విమర్శలు గుప్పిస్తున్నారు. కావలి పట్టణంలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కావలి వన్‌టౌన్ యస్ఐ సుమన్ సంఘటనాప్రదేశాన్ని సందర్శించి కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి గెలుపుతో

### కావలిలో సంబరాలు



**కావలి, నవంబర్23 ప్రభాతవార్త** మ హారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో యన్‌డిఎ విజయకేతనం ఎగురవేయడంతో కావలి బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో శనివారం ట్రంకురోడ్డులోని శివాజిసెంటర్‌లో బిజెపి నేతలు విజయోత్సవ సంబరాలు నిర్వ హించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో మహారాష్ట్రలో బిజెపి విజయం సాధించిందని కొనియాడారు. నరేంద్రమోడి పాలనను దేశవ్యాప్తంగా ప్రజలు స్వాగతిసు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సంయుక్త కోశాధికారి కందుకూరి వెంకటసత్యనారాయణ, బిజెపి పట్టణ అద్యక్షుడు బెల్లంకొండ మాల్యాద్రి, కన్వీనర్ సివిసి సత్యం, అమరా వెంకటసుబ్బారావు, చెన్నా వెంకటరామయ్య, బెల్లంకొండ మాల్యాద్రి, బంగారువ్యాపారి రాజా, మునుపుడి సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు. అందరికి స్వీట్స్ పంపిణిచేశారు.

## మాలకొండస్వామికి రామకృష్ణాపురం గ్రామస్తుల బియ్యం వితరణ

**వలేటివారిపాలెం నవంబరు 23, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారికి శనివారం లింగసముద్రం మండలంలోని రామకృష్ణాపురంకు చెందిన పలువురు గ్రామస్తులు 85బస్తాల బియ్యంను వితరణగా అందచేశారు.సుమారు 22క్వింటాల్స్‌ను ఆలయ డిప్యూటీ కమీషనర్ కెవి సాగర్‌బాబుకు శనివారం మాలకొండలో మినీ వాహనంనలో తీసుకొచ్చి అందచేశారు.ఇందుకు దాతలను డీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది వెంకటేశ్వరరావు, నారాయణతోపాటు పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## లబ్దిదారుడు మృతి చెందితే వారసునికి పింఛను

**వలేటివారిపాలెం నవంబరు 23, ప్రభాతవార్త** సామాజిక ఫించనుదారుడు మృతిచెందితే సదరు పించనును మృతుని వారసులుకు మంజూరుచేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.వృద్దాప్య పించను తీసుకుంటూ భర్త మృతిచెందితే బార్యకు,బార్య మృతిచెందితే భర్తకు ఆటోమేటిక్‌గా మంజూరుచేయాలని సెర్ప్‌సంస్ద ముఖ్య కార్యనిర్వహణాధికారి జి.వీరపాండ్యన్ ఐఏఎస్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల డీఆర్‌డీఏ ప్రాజక్టు డైరక్టర్లుకు, నగరపాలక సంస్ద అధికారులుకు, మున్సిపల్ కమీషనర్‌లకు, ఎంపీడీవోలకు ఈ నెల 22వ తేదీన ఆదేశాలు జారీ చేశారు.ఈ ఆదేశాల మేరకు క్షేత్రస్దాయిలోని సంబందిత అధికారులు మరణ ధృవీకరణ పత్రం అందగానే వారసులకు పించను అందించనున్నారు.గతంలో భర్త లేదా బార్య మృతి చెందితే బార్య, బార్య మృతిచెందితే వయస్సురీత్యా భర్త ప్రెష్‌గా ధరఖాస్తుచేసుకోవాల్సి ఉండేది. తాజా ఆదేశాల మేరకు మరలా ధరఖాస్తుచేయకుండా మృతుని బార్యకు లేదా భర్తకు సత్వరన్యాయం చేకూరనుంది.దీనితో పలువురు లబ్దిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ క్యాంపెయిన్



**బుచ్చి నవంబర్ 23 ప్రభాతవార్త :** నారాయణపురం పాఠశాలలో శనివారం " గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ క్యాంపెయిన్ "కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార ్యక్రమం డాక్టర్ చీదరాల చెన్నయ్య నేతృ త్వంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మా న్ని నవంబర్ 15 నుండి 30 వ తేది వం కు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతి థిగా పాల్గొన్న డాక్టర్ వై ఏడుకొండలు మాట్లాడుతు మన చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చేతులు శుభ్రం లేకపోతే చేతులకు ఉండే క్రిములు, బ్యాక్టీరియా, వైరస్‌లు మనం తినే ఆహారం ద్వారా మన శరీరంలోకి వెళ్తాయని అన్నారు. దీని వల్ల మనకు తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో బాగంగా విద్యార్థులతో కలిసి గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ గారి సూచనలతో అందరు హ్యాండ్ వాష్ చేసు కున్నారు. ఈకార్యక్రమంలో పేరెంట్స్ కమీటి చైర్మన్ మోర్ల గోవర్ధన్, ఏ.ఎన్.ఎం బిందు, హెల్త్ అసిస్టెంట్ షేక్ ఖాజా మొహిద్దీన్, ఆశా వర్కర్ శారద, కొమర కళ్యాణ్ ,మిండ మహేష్, తదితరులు పాల్గోన్నారు.

## హ్యాపీసంస్థ ద్వారా నిరుపేదలకు దుప్పట్లు పంపిణి



**కావలిరూరల్, నవంబర్23 ప్రభాతవార్త :** హ్యాపీసేవాసంస్థ ఆధ్వర్యంలో కావలిపట్టణ శివా రుప్రాంతమైన శివరామసుబ్బయ్య కాలనీ లోని నిరుపేదలకు దుప్పట్లు, పండ్లు, స్వీట్స్ శని వారం ముఖ్య అతిధిగాపాల్గొన్న ఒన్‌టౌన్ యస్ ఐ షేక్.జమాల్‌వలి చేతులమీదుగా పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హ్యాపీసేవాసంస్థ సలహాదారు చేవూరు ప్రభయ్య తల్లి అయిన చేవూరు లక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఇలాంటి సేవాకార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని తెలియచేశారు. ఈ చలికాలంలో దుప్పట్లు ఎంతగానో ఉపయోగపడతాయని హ్యాపీసేవాసంస్థ సభ్యులు చేస్తున్న సేవలు ఎంతోబాగున్నాయని తెలియచేశారు. లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి మాట్లాడారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు గుర్తుంచుకుని వారి జ్ఞాపకార్థం ఇటువంటి సేవాకార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలియచేశారు. హ్యాపీసేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనిబాష మాట్లాడారు. హ్యాపీసేవాసంస్థకు కుడిభుజమైన చేవూరు ప్రభయ్య ఎల్లవేళలా పేదలకు సహాయమందించేందుకు ముందుంటారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హ్యాపీసేవాసంస్థ ఉపాధ్యక్షులు దేవరకొండ విజయ్, దాత మరియు హ్యాపీసేవాసంస్థ సలహాదారులు చేవూరు ప్రభయ్య, సభ్యులు షేక్. చాన్‌బాష, చేవూరు విజయమ్మ, కె.కోటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పేదమహిళకు జీవనోపాధి కల్పించిన ఎయస్ఐ పరమేశ్వరి



**కావలిరూరల్, నవంబర్23 ప్రభాతవార్త :** కావలిపట్టణ నివాసులు ప్రస్తుతం గూడూరు రూరల్ పోలీసుస్టేషన్‌లో ఎయస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న మార్టూరి పరమేశ్వరి తల్లిదండ్రులైన మార్టూరి మాలకొండయ్య, సరోజనమ్మ దంపతుల జ్ఞాపకార్థం కావలి పట్టణం జంగాలకాలనీలోని నేలపనేని అంకమ్మ అనే నిరుపేద మహిళకు జీవనోపాధి నిమిత్తం శనివార బట్టలు వ్యాపారం పెట్టించడం జరిగింది. అనంతరం సంయుక్తసేవాసంస్థ ద్వారా చదువుకుంటున్న పేదవిద్యార్థులకు అన్నదానం చేసి విద్యార్థులందరితో కలిసి సంతోషంగా భోజనం తినడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడారు. నేటి దాత ఎయస్ఐ పరమేశ్వరి గత 5సంవత్సరాలనుంచి సంయుక్త సేవాసంస్థ సభ్యులుగా చేరి సంస్థద్వారా పేదలకు సేవలందిస్తున్నారని తెలియచేశారు. గతంలోకూడా వారితల్లిదండ్రులపేరుమీద ఒకనిరుపేద మహిళకు కుట్టుమిషన్‌ను ఇచ్చి స్వయంజీవనోపాధిని కల్పించారని తెలియచేశారు. ప్రస్తుతం మరో పేదమహిళ అంకమ్మకు స్వయంఉపాధి నిమిత్తం బట్టలవ్యాపారం పెట్టించడం జరిగిందన్నారు. అంకమ్మ భర్త ఇటీవల క్యాన్సర్‌వ్యాధితో మరణించారని కష్టకాలంలో ఉన్నవారికి జీవనోపాధిని కల్పించి ఆ కుటుంబానికి అండగా నిలిచారని తెలియచేశారు. ఈ సందర్భంగా ఎయస్ఐ పరమేశ్వరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు.

## కూటమి హయాంలోనే అభివృద్ధికి నిర్వచనం



**సీతారామపురం నవంబర్ 23 ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో మండలకేంద్రమైన సీతారామపురంలోని బిసి కాలనీ బెస్తకాలనీ ,రజక కాలనీ, తోట కాలనీ, కురవ వీదులలో 98 లక్షల వ్యయంతో సిసి రోడ్లు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఏర్పడి తరువాత గ్రామాభివృద్ధికి పెద్ద పీట వేశారని 98 లక్షల నిధులతో సీతారామపురంలో సిమెంట్ రోడ్లు మంజూరు చేయించి ప్రతి బజారుకు మట్టిరోడ్లు లేకుండా సిసిరోడ్లు వేయడం జరిగిందని అన్నారు. సిమెంట్‌రోడ్డు నాణ్యత ఉండే విధంగా వేస్తున్నట్లు తెలిపారు. మొదట విడతలో 50కిపైగా పనులు మంజూరు అయినట్లు అధికారులు చెబుతున్నారు. ఈనెలాఖరులోపు పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. జనవరిలో 2 వ విడత పనులు మొదలౌతాయని మార్చిలోపు పూర్తి చేయాలని తెలిపారు.

## జాతీయ విపత్తు స్పందన దళం (యన్‌డిఆర్‌యఫ్) అవగాహన సదస్సు



**కావలిరూరల్, నవంబర్23 ప్రభాతవార్త :** జవహర్‌భారతి డిగ్రీకళాశాలనందు శనివారం జాతీయవిపత్తు స్పందనాదళం వారిచే కమ్యూనిటి అవేర్‌నెస్ మరియు ప్రిపేర్‌నెస్ కార్యక్రమం శంకరన్ సెమినార్‌హాల్‌నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్స్‌పెక్టర్ ఆఫ్ యన్‌డిఆర్‌యఫ్ రాజీవ్ ధారీఫా, (సి.టి/జి.డి) మరియు యన్‌డిఆర్‌యఫ్ టీం సందీప్‌కుమార్‌రెడ్డి పాల్గొని తుఫాన్, సునామి, భూకంపం మరియు అగ్నిప్రమాదాలవంటి విపత్తులు సంభవించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలను, మెలకువలను మరియు జీవపరమైన అత్యవసర పరిస్థితులలో చేయవలసిన ప్రధమచికిత్స, సిపిఆర్ మొదలగువాటిని ప్రత్యక్షంగా యన్‌డిఆర్‌యఫ్ టీమ్ ద్వారా కార్యరూపంగా తెలియచేసి మరియు పిపిటి ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యక్షత వహించారు. స్వయంఉపాధికోసం డైరెక్టర్ ఆర్.మాల్యాద్రి వందన సమర్పణ చేశారు. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి కార్యనిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారి 99 వ జయంతి

## రోడ్డుపక్కన ఉన్న నిరుపేదలకు దుప్పట్లు పంపిణి



**బుచ్చి నవంబర్ 23 ప్రభాతవార్త:**కలియుగ ఆరాధ్య దైవం , సర్వ దేవతాతీత స్వరూపులు భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా వారి 99 వ జయంతి సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం సుహాసిని నగర్‌కి చెం దిన సత్యసాయి భక్తులు పోలిశెట్టి వినోద్‌బాబు కుటుం బం తెల్లవారు జామున శ్రీకోదండరామస్వామి ఆలయ నుండి నెల్లూ రు రంగనా ధస్వామి ఆలయం వరకు గల బస్సు షెల్టర్ల,షాపుల వద్ద రోడ్లపక్కన నిద్రిస్తున్న నారాయణ స్వరూపులైన నిరుపేదలపై దుప్పట్లు కప్పడం జరిగింది. అలాగే సుహాసిని నగర్‌లో పోలిశెట్టి వినోద్‌బాబు నివాస గృహం " శ్రీసాయి హృదయ్ " మరియు శ్రీసత్య సాయి అనుగ్రహ వద్ద నిరుపేదలకు ప్రసాద వినియోగం విచ్చేసిన మహిళలకు చీరలు, పురుషులకు లుంగీలు,వృద్దులకు దుప్పట్లు, పంపీణి చేశారు. సాయి ంత్రం శ్రీసాయి హృదయ్ నందు స్వామి వారి నామ సంకీర్తిన (భజన కార్యక్రమాన్ని) నిర్వహించారు. అనంతరం కేకుకట్ చేసి భక్తులకు పంచిపెట్టారు.

## హౌస్‌హోల్డింగ్ సర్వేను పరిశీలించిన ఎంపిడిఒ



**వింజమూరు,నవంబర్23ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని సచివాలయం1, 5 పరిధిలో జరుగుతున్న హౌస్‌హోల్డ్ ంగ్ సర్వేను ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి పరిశీలించారు. సచివాలయంలోని వివిద రికార్డులను పరిశీలించి ప్రజలకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది నిర్ణీతసమయంలో హాజరు కావాలని, తప్పనిసరిగా బయోమెట్రిక్ వేయాలని, ఫీల్డ్ వెరిఫికేషన్‌కు వెళితే మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, గ్రామాల్లోని ప్రజలందరూ మరుగుదొడ్లు వినియోగించుకునేలా అవగాహన పరచాలన్నారు. కమ్యునిటీ శానిటరీ కాంప్లెక్స్ మరమ్మత్తులను డిసెంబర్ 5వ తేదీలోపు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. హౌస్‌హోల్డ్ జియో టాకింగ్ సర్వే పారదర్శకంగా నిర్వహించాలన్నారు. నడిమూరులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు నాణ్యమైన ఆహారా న్ని అందించాలన్నారు. బరువుతక్కువ ఉన్న పిల్లలనుగుర్తించి వారి పురోభివృద్ధికి చర్యలుతీసుకోవాలని అంగన్ వాడీ టీచర్‌కు సూచనలుచేశారు. పంచాయతీ కార్యదర్శి శివకుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పశు గర్భకోశవ్యాధి నివారణపై ఉచిత వైద్య శిబిరం



**వింజమూరు,నవంబర్23ప్రభాతవార్త:** వింజమూరు మండలం శంఖవరం గ్రామంలో శనివారం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో పశు గర్భకోశ వ్యాధి నివారణా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి డిఎల్‌డిఎ చైర్మెన్, డిప్యూటీ డైరెక్టర్ వి.పి.సి.డాక్టర్ సోమయ్య, డాక్టర్ శ్రీనివాసరావ్ డాక్టర్ జయచంద్ర, డాక్టర్ కోటేశ్వరరావ్, డాక్టర్ అన్సా రి లు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు , పశుపోషకులకు పశుపోషణ, పాడిపరిశ్రమపై అవగాహన కల్పించారు. పశుపోషణలో మేలైన యాజమాన్య పద్ధతులు, మెళుకువలు తెలిపారు. రైతులు మేలుజాతి పశువుల అభివృద్ధికి లింగనిర్ధారణ వీర్యం ద్వారా కృత్రిమ గర్భధారణ చేసి పెయ్యిదూడల ఉత్పత్తి చేయవచ్చన్నారు. జిల్లాలో 2లక్షల పశువులకు పెయ్యిదూడల ఉత్పత్తే లక్ష్యంగా ఈకార్యక్రమం జరుగుతుందన్నారు. ఒక్కో పశువుకు 1350రూపాయలు విలువైన రెండు లింగనిర్ధారణ వీర్యనాళికలను తయారుచేసి అందులో 850 రూపాయలు సబ్సిడీ ఇచ్చి కేవలం 500రూపాయలు మాత్రమే రైతు వాటా కింద చెల్లించాల్సి ఉందన్నారు. పశువులకు కృత్రిమ గర్భధారణ ద్వారా పెయ్యిదూడలను పొందవచ్చన్నారు. పశువులకు రెండుసార్లు పిండ మార్పిడి ఎం్రడియో ట్రాన్స్ ఫర్ టెక్నాలజీద్వారా ఒక పశువుకు యదవచ్చినప్పుడు అండాశయం నుండి ఒక్క అండం మాత్రమే విడుదలవుతుందని కృత్రిమ గర్భోత్పత్తి ద్వారా వీర్యదానం చేసినప్పుడు చూడుకుడుతుం దన్నారు. చూడు కాలం పూర్తయ్యాక పెయ్యిదూడ పుడుతుందన్నారు. ఈవిధమైన పద్ధతిలో పాడిపశు వుకాలంలో 8నుండి10పెయ్యిదూడలకు జన్మనిస్తుందన్నారు. అనంతరం శిబిరానికి వచ్చిన పశువులను పరిక్షించారు. మేలుజాతి పశుగ్రాసం గురించి తెలిపారు. తన భూమిలో సగభాగం పశుగ్రాసం పెంచేలా చూడాలన్నారు. 48దూడలకు, గొర్రెలకు నట్టల నివారణా మందును తాగించారు. హైటెక్ ఫార్మాకంపెనీ ప్రతినిధి మహేష్‌రెడ్డి 20వేల రూపాయల విలువకలిగిన పశువులకు మినరల్ మిక్సర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాటిబోయిన మాల్యాద్రి యాదవ్, భోగిరెడ్డి వెంకటరమణారెడ్డి, పశువైద్య సిబ్బ ంది రామాంజనేయులు, రవీంద్ర, బాలకృష్ణ, హజరత్తయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు అనర్థదాయకం





**ఆత్మకూరు, నవంబర్23ప్రభాతవార్త:** మండలంలోని పమిడిపాడులో శనివారం బాల్యవివాహాల నియంత్రణపై అవగాహనా సదస్సును నిర్వహించారు. పమిడి పాడు అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్త ఎం.శ్రీదేవి ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ ఎస్.కె.నారాయణమ్మ పర్యవేక్షణలో నిర్వహించిన ఈసదస్సుకు ముఖ్యఅతిథిగా ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.సునీలత హాజరయ్యారు. ఆమె ఈసందర్భంగా మాట్లాడుతూ బాల్యవివాహాలు అనర్థదాయకమన్నారు. బాలికలకు 18సంవత్సరాల లోపు వయసు ఉన్నప్పుడు వివాహాలు చేయరాదని అలా చేస్తే వారు మానసికంగా, శారీరకంగా , ఆరోగ్యపరంగా చితికిపోతారన్నారు. కావున తల్లిదండ్రులు బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలపై అవగాహన పెంచుకొని తమ పిల్లలకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. ఆప్రాంతంలోని బాలింతను సందర్శించి ఆమెకు వ్యక్తిగత పరిశుభ్రతల గురించి వివరించారు. బిడ్డకు పాలు ఇచ్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. అలాగే తల్లి పాలు ఇస్తుంది కావున అదనపు ఆహారాన్ని తీసుకోవాలని, దాంతో బిడ్డకు పాలు ఎక్కువసార్లు ఇచ్చేందుకు అవకాశం ఉందన్నారు. ప్రతి తల్లి తన బిడ్డకు పూర్తి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాల న్నారు. 7వ నెల నుండి అదనపు ఆహారాన్ని అందించాలన్నారు. ఈకార్యక్రమంలో నబ్బీనగరం అంగన్‌వాడీ కార్యకర్త రత్నమ్మ, తల్లులు, గర్భవతులు, బాలింతలు, కిశోరబాలికలు, చిన్నారులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని రక్షించుకోవచ్చు



**కలువాయి నవంబర్ 23 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునని బివిఎన్‌ఆర్ జడ్పి హైస్కూల్ ఎన్‌సిసి ఆఫీసర్ జి .పెంచల పుల్లయ్య పేర్కున్నారు. శనివారం ఎన్‌సిసి డే సందర్భంగా 24 వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ డి.కరచంద్ ఆదేశాల మేరకు వేడకలను నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడలలో మానవ హారాన్ని ఏర్పాటు చేశారు. మొక్కలు పెంచడం వల్ల కలిగే లాభాలు గురించి నినాదాలు చేస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ ఎస్‌సి పాఠశాల నందు పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. విద్యార్థులు పాల్గొన్నారు.

## మెనూను సక్రమంగా అమలు చేయాలి



**కోవూరు, నవంబం23 ప్రభాతవార్త :** సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేసేలా సంక్షేమ అధికారులు తప్పక చొరవ తీసుకోవాలని ఏఎస్‌డబ్ల్యూ తిరుపతయ్య అన్నారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహం-3ని శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించేలా చూడాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల పట్ల కూఆ ఆసక్తి చూపేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారి జ్యోతి ప్రభ ఉన్నారు.

## ప్రజల్లో మరింత అవగాహన పెంచాలి



**కోవూరు, నవంబం23 ప్రభాతవార్త :** ఓటు నమోదు మార్పు, బదిలీలకు సంబంధించి ప్రజల్లో మరింత అవగాహన పెంచేలా బూత్ లెవల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఈఓ ఆఫీస్ స్పెషలాఫీసర్ టి. వెంకటేశ్వర్లు అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయం, కోనమ్మతోట లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ లిస్టులలో మృతిచెందిన వారి పేర్లు లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజల నుంచి క్లైమ్‌లు ఎక్కువగా వచ్చే లా చూడాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఎలక్షన్ కమిషన్ కల్పించిందని దీనిని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీఎల్‌వోలు కూడా వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్, బీఎల్‌వోలు ఉన్నారు.

## బాల్య వివాహాల వలన అనేక నష్టాలు



**కోవూరు, నవంబం23 ప్రభాతవార్త :** బాల్య వివాహాలు చేయడం వలన ఆరోగ్యపరంగా బాలికలలకు అనేక నష్టాలు ఉన్నాయని మాట్లాడుతున్న ఇన్‌చార్జి సీడీపీవో ప్రసన్న లక్ష్మి తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ చంద్రమౌళినగర్ కాలనీలో బాల్య వివాహాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివాహ వయస్సు వచ్చిన తర్వాతే బాలికకు పెళ్లి చేయాలే తప్ప బాల్య వివాహాలు చేయడం వలన వారికి అనేక ఆరోగ్యపరమైన సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇనమడుగు వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. దీనిపై అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని ప్రాంతాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా చూడాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, తదితరులు పలు సూచనలు చేశారు.

## చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి



**కోవూరు, నవంబం23 ప్రభాత వార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నిర్దేశించిన మెనూను డొక్కా సీతమ్మ మధ్యా హ్న భోజనం పథక ంలో అందిం చేలా ఏజెన్సీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంఈ వో-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూ రు పంచా యతీ పరిధిలోని కేశవ నగర్ పాఠశాలను శనివారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మెనూను క్రమం తప్పకుండా అమలు చేయడమే కాకుండా విద్యార్థులకు భోజనం అందించే ప్రాంతంలో మెనూను గోడకు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ సందర్భంగాఆమె భోజనం రుచి చూసి ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## విలువిద్య పోటీలో వశిష్ట విద్యార్థిని ప్రతిభ



**కోవూరు, నవంబం23 ప్రభాతవార్త :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మన్యం జిల్లా పార్వతిపురంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి విలు విద్య పోటీలో కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న వశిష్ట ఆంగ్ల మాధ్యమ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని ఏ. ప్రీతి పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారు. 200 మీటర్ల విభాగంలో కాంస్య పతకం, 30 మీటర్ల విభాగంలో రజత పతకం సాధించిన జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 10వ తేది నుంచి 20వ తేది వరకు గుజరాత్‌లో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి విలు విద్య పోటీల్లో ప్రీతి పాల్గొని ఆంధ్రప్రదేశ్ జట్టు విజయంలో ఎంతగానో తోడ్పడింది. ఈ మేరకు శనివారం పాఠశాలలో ప్రీతిని కరస్పాండెంట్ కోడూరు రాధికారెడ్డి ప్రత్యేకంగా మెమెంటోతో అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు కేవలం చదువే కాకుండా వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా తమవంతు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రీతికి విలు విద్యలో శిక్షణ ఇచ్చిన రామకృష్ణ ఆర్చరీ అకాడమి కోచ్ భరద్వాజరెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నారు.

## రామచంద్రాపురంలో పుస్తక మిత్ర ప్రారంభం



**బుచ్చి నవంబర్ 23 ప్రభాతవార్త :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు నిరంతరం నేర్చుకుంటేనే నెగ్గగలరని బుచ్చిరెడ్డిపాళెం ఎంఇఒ దిలీప్‌కుమార్ అన్నారు. బుచ్చి రెడ్డిపాళెం నగర పంచాయితీలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఎన్‌ఆర్‌ఐ వాసవి అసోసియేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన " పుస్తక మిత్ర" గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట పాటు పుస్తక పఠనం చేయడం వలన నిరంతర పరిశీలన, ఏకాగ్రత విషయ పరిజ్ఞానం అలవడుతాయన్నారు. పిల్లల చేత ప్రతిరోజు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నీతి కథలు దేశభక్తి, విలువలు, పెంపొందించే పుస్తకాలను చదివించాలన్నారు. పాఠశాలలో పుస్తక మిత్ర గ్రంథాలయ ఏర్పాటుకు సహకరించిన ఎన్నారై వాసవి అసోసియేషన్ సభ్యులు, సామాజిక వేత్తలైన గండికోట సుధీర్ కుమార్‌ని, మాల్యాద్రిని ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులరెడ్డి, జిల్లా రిసోర్స్‌గ్రూప్ సభ్యులు, ఉపాధ్యాయులు వేదవతి, నిర్మల, వేణు, విజయకుమారి, సిఆర్‌ఎంటి మాల్యాద్రి, విద్యార్దులు పాల్గొన్నారు.

## జెసిబి దొంగతనంలో ముద్దాయిల అరెస్ట్... జెసిపి స్వాధీనం



**కావలి, నవంబర్23 ప్రభాతవార్త** జెసిబి దొంగతనం కేసులో ముద్దాయిలను అరెస్ట్‌చేసి 12లక్షలరూపాయలు విలువ కలిగిన జెసిబిని స్వాధీనం చేసుకున్నట్లు కావలి డిఎస్పి పి.శ్రీధర్ తెలిపారు. కావలి డిఎస్పి కార్యాలయ ఆవరణంలో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డిఎస్పి శ్రీధర్ ముద్దాయిలను, జెసిబిని చూపిస్తూ వివరాలు వెల్లడించారు. కావలి నియోజకవర్గంలోని అల్లూరుకు చెందిన బండ్ల మోసెస్ ఫిర్యాదును పురస్కరించుకుని జెసిబి దొంగతనం కేసును నమోదుచేయడం జరిగిందన్నారు. గతనెల 29,30వ తేదీల్లో జెసిబిని దొంగిలించి బలిజపాళెం అల్లూరు గ్రామంలో జనసాంద్రంలేని ప్రదేశం, రోడ్డు పక్కనగల ఖాళీస్థలంలో పార్క్‌చేశారన్నారు. ముగ్గురు ముద్దాయిలు దొంగిలించిన జెసిబిని అవకాశంచూసి అమ్ముకుని సొమ్ముచేసుకోవాలని పొలాల్లోదాచి ఉంచారన్నారు. తమిళనాడు రాష్ట్రం తిరువళ్లూరుజిల్లా కీలానల్లూరుకు చెందిన సాలయ్యశివయ్య, కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామానికి చెందిన శెట్టిపల్లి రఘురామయ్య, దగదర్తి మండలం పెద్దపుత్తేడు పంచాయితీకి చెందిన షేక్. షాజహాన్‌లు జెసిబిని దొంగిలించారన్నారు. అల్లూరుకు చెందిన బండ్ల మోసెస్ వద్ద సాలయ్యశివయ్య ఆరునెలలు జెసిబికి డ్రైవర్‌గా పనిచేసి మానేశాడన్నారు. ప్రస్తుతం కోవూరుపల్లి శీనయ్యవద్ద జెసిబికి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడన్నారు. కోవూరుపల్లి శీనయ్యవద్ద పనిచేసే సూపర్‌వైజర్ శెట్టిపల్లి రఘురామయ్య, షేక్. షాజహాన్‌లు కలిసి ఆర్థిక ఇబ్బందులతో ముగ్గురూ జెసిబిని దొంగిలించారన్నారు. ఈ ముగ్గురిని ఉలవపాళ్ల క్రాస్‌రోడ్డు జంక్షన్‌వద్ద శనివారం అరెస్టుచేయడం జరిగిందన్నారు. వారి ఆధీనంలో ఉన్న 12లక్షలరూపాయల విలువైన జెసిబిని కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కావలిరూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బి. పాపారావు, అల్లూరు యస్ఐ కె.కిషోర్‌బాబు, పోలీసుసిబ్బందితో ముగ్గురిని చాకచక్యంగా అరెస్ట్‌చేసినట్లు డిఎస్పి శ్రీధర్ తెలిపారు. ఈ సమావేశంలో సిఐ పాపారావు, అల్లూరు యస్ఐ కె.కిషోర్‌బాబు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## తాళ్లూరికి నివాళులర్పించిన మంత్రి ఆనం



**కావలి, నవంబర్23 ప్రభాతవార్త** దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి తాళ్లూరికి నివాళులర్పించారు. శనివారం దగదర్తిలో జరిగిన తాళ్లూరి ఉత్తరక్రియల్లో మంత్రి ఆనం పాల్గొన్నారు. దగదర్తి మండలానికి చెందిన నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి మాజీచైర్మన్ తాళ్లూరి రమణయ్యనాయుడు మృతిచెందడంతో ఉత్తరక్రియల్లో మంత్రి ఆనం పాల్గొన్నారు. తాళ్లూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తాళ్లూరిసేవలను కొనియాడారు. కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని వ్యక్తంచేశారు. మంత్రి ఆనంవెంట కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, దగదర్తి మండల టిడిపి అద్యక్షుడు అల్లం హనుమంతరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లూరికి నివాళులర్పించిన కావలి ఎమ్మెల్యే



**కావలి, నవంబర్23 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శనివారం దగదర్తిలోని తాళ్లూరి ఉత్తరక్రియల్లో పాల్గొన్నారు. తాళ్లూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని వ్యక్తంచేశారు. ఎమ్మెల్యేవెంట టిడిపి రాష్ట్రకార్యదర్శి పమిడి రవికుమార్‌చౌదరి, టిడిపి కావలినియోజకవర్గ లీగల్‌సెల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## నీటి వనరుల సంరక్షణకు సహాకరించండి: జెడ్పిటిసి సభ్యుడు రావెళ్ల నాగేంద్ర



**నెల్లూరు అర్బన్, 23,ప్రభాతవార్త :** జిల్లా సుదూర మెట్ట ప్రాంతమైన వరికుంటపాడు మండలానికి ప్రధాన నీటి వనరులైన డ్యాంలను సంరక్షించాలని జెడ్పిటిసి సభ్యుడు రావెళ్ల నాగేంద్ర కోరారు.శనివారం జెడ్పి సమావేశంలో జెడ్పిటిసి సభ్యుడు రావెళ్ల నాగేంద్ర మాట్లాడుతూ మండలానికి త్రాగు,సాగునీరు కు ప్రధాన వనరు అయిన నక్కలగండి డ్యాంను రక్షించాలనీ,అందుకు అవసరమైన నిధులను కేటాయించాలనీ కోరారు.కుడి,ఎడమ కాలువల్లో నీరుదల అయ్యే అవకాశాలు లేవని,చిల్ల చెట్లు,పిచ్చి చెట్లతో నిండి ఉన్నాయనీ కాబట్టి అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.మా మండలానికి వర్షాలు చలా తక్కువగా ఉంటాయని కాబట్టి అంతో కొంత వర్షాలు పడితే నక్కలగండి నుండి నీరు వృధాగా పోతుందని కాబట్టి వెంటనే నక్కలగండి డ్యాంకు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.

## మద్దూరి వివాహ వేడుకలకు హాజరైన మేకపాటి



**వింజమూరు,నవంబర్23ప్రభాతవార్త:** వింజమూరు సొసైటీ మాజీ చైర్మెన్ మద్దూరు చిన్నికృష్ణారెడ్డి తనయుడు మద్దూరు శశిధర్‌రెడ్డి–అనూష దంపతుల వివాహానికి ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తనయుడు, యువనేత మేకపాటి అభినయ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి శశిధర్‌రెడ్డి నలుగు కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఈ నెల 26న డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా



**కోవూరు, నవంబం23 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్ సంయుక్తంగా ఈ నెల 26వ తేది కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో ఉన్న వైకెఆర్అండ్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 26వ తేది మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఈ జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని, ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయన్నారు. ఈ జాబ్‌మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతీ యువకులు ఆధార్ కార్డు జెరాక్స్‌లు, బయోడేటాతో రెస్యూమ్ తీసుకురావాలన్నారు. 10వ తరగతి నుంచి డిగ్రీ, డిప్లమా చదివిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 6301529271 , 9494456326ను సంప్రదించాలన్నారు.

## రెండవరోజు ఉత్సాహంగా సాగిన మాస్టర్ ఒరాటర్ కాంటెస్ట్




**నెల్లూరు,నవంబరు23 ప్రభాతవార్త–విద్య** నగరంలోని స్థానిక నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న నారాయణ విద్యాసంస్థల విద్యార్థులకు నిర్వహిస్తున్న మాస్టర్ ఒరాటర్ కాంటెస్ట్ రెండవరోజైన శనివారం ఉత్సాహంగా సాగింది.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఎజిఎం రవివర్మ ముఖ్యఅతిధిగాపాల్గొని మాట్లాడారు. జిల్లాలోని నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ 23 బ్రాంచ్‌ల్లో అకడమిక్‌తోపాటూ కమ్యునికేషన్,పబ్లిక్‌స్పీకింగ్,లీడర్ షిప్ ప్రోగ్రాంస్‌పై పోటీలు నిర్వహించటం జరిగిందని, ఈ ప్రోగ్రామ్స్‌లో 1నుండి 9వ తరగతి వరకు చదివే 180 మందికి పైగా విద్యార్థులు వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనపరి చారన్నారు. నేడునిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ప్రోత్సహించి ప్రతిభా పురస్కారాలను అందించటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు స్కిల్స్ డెవలప్ మెంట్ కోసం ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. తమ విద్యాసంస్థల్లోన్ని అన్నీ పాఠశాలల్లోని విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్ విభాగం నిర్వహించిన మాస్టర్ ఒరాటర్ పోటీల్లో వారు సత్తా చాటటం సంతోషంగా ఉందని నారాయణ పాఠశాలల ఏజిఎం రవివర్మ తెలిపారు. మూడురోజుల పాటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యా సం స్థల జిఎం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎజిఎం, డిజిఎంలు, అధ్యాపకులు తది తరు లు పాల్గొన్నారు.

## తాళ్లూరికి నివాళులర్పించిన కాకాణి, ప్రతాప్‌రెడ్డి





**కావలి, నవంబర్23 ప్రభాతవార్త** వైసిపిపార్టి సీనియర్ నాయకులు, దివంగత మాజీ మార్క్‌ఫెడ్ డైరక్టర్ తాళ్లూరి రమణయ్యానాయుడుకు వైసిపి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కావలి వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు నివాళులర్పించారు. శనివారం దగదర్తిలో జరిగిన తాళ్లూరి ఉత్తరక్రియల్లో వారు పాల్గొని చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. వారివెంట కావలి వైసిపినేతలు చెన్ను ప్రసాదరెడ్డి, కుందుర్తి శీనయ్య, పాల్గొన్నారు.

## ఉలవపాడులో ఉచిత వైద్య శిబిరం



**ఉలవపాడు, నవంబర్ 23, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉలవపాడులోని సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి పెద్దినేని అనుదీప్ ఆర్థోపెటిక్ హైదరాబాద్ హాస్పిటల్ డాక్టర్ యు.రాజేష్, జనరల్ డాక్టర్ జే.సుస్మిత, గైనకాలజిస్టు వీరు ముగ్గురు డాక్టర్లు వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో వచ్చిన ప్రజలను పరీక్షించి ఈసీజీ, షుగర్‌పరీక్ష తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. సుమారుగా 200 మంది పాల్గొన్నారని డాక్టర్ రాజేష్ తెలిపారు. సరయుస్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వలస కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా

### - ఒక కూలీ మృతి.. 8 మందికి గాయాలు





**కోవూరు, నవంబం23 ప్రభాతవార్త :** సుదూర తీర ప్రాంతాల నుంచి పొట్ట కూటి కోసం బెంగాల్ నుంచి వచ్చిన వలస కూలీల్లో ఉపాధి కోసం వెళ్తూ అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో ఉత్తరప్రదేశ్‌లో పిలివి ప్రాంతానికి చెందిన సుసిన్ సర్దార్ (30) మృతి చెందగా.. ఆ ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న 18 మంది కూలీల్లో మరో 8 మందికి గాయాలయ్యాయి. ఈ మేరకు ప్రమాద సంఘటనను తెలుసుకున్న కోవూరు సీఐసుధాకర్‌రెడ్డి,ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్, కాన్పూర్, వెస్ట్ బెంగాల్, తదితర ప్రాం తాల నుంచి వలస కూలీలు కోవూరు ప్రాంతంలో వరినాట్లు వేసేందుకు వచ్చారు. ఈ ప్రాంతంలో ఓ రైతుకు చెందిన పొలంలో వరి నాట్లు వేసేందుకు శనివారం ఉదయం 18 కూలీలతో ట్రాక్టర్ కోవూరు నుంచి కొత్తూరు వైపుకు బయలు దేరింది. ఈ నేపథ్యంలో రహదారి టర్నింగ్ ప్రాంతంలో ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి పక్కనే ఉన్న కాలువలో ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతోసుసిన్ సర్దార్ అక్కడిక్కడే మర ణిం చగా.. ఉత్తరామ్, తపస్‌డాలీ, రబియా, నారాయణ మెండల్, విక్రమ్ మెం డల్, ఆసీ మెండల్, గురుదాస్, నేపాల్, దీపాంకర్‌లకు గాయాలు కాగా.. వీరం దరినీ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.ఈమేరకు కేసునమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంగనాథ్‌గౌడ్ తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ఉత్తరప్రదేశ్‌కు తరలించేలా సంబంధిత రైతు ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

## కావలికాలువ పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే





**కావలి, నవంబర్23 ప్రభాతవార్త** దగదర్తి మండలం చెన్నూరువద్ద కావలి కాలువ పూడికతీత పనులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శనివారం ప్రారంభించారు. జెసిబికి టెంకాయకొట్టి పూజలుచేశారు. ఎమ్మెల్యే దగుమాటికి టిడిపి రాష్ట్రకార్యదర్శి పమిడి రవికుమార్‌చౌదరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతంపలికి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. 5సంవత్సరాల వైసిపిపాలనలో కావలికాలువలో తట్టమట్టి ఎత్తినపాపాన పోలేదన్నారు. 900 క్యూసెక్కుల నీటిలభ్యత ఉండవలసిన కావలికాలువలో 500 క్యూసెక్కుల నీరుకూడా ఆయకట్టుకు అందడంలేదన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి 3కోట్ల 84లక్షల నిధులతో పూడికతీతపనులు చేపట్టామన్నారు. చిట్టచివరి ఆయకట్టువరకు సాగునీరు అందించడమే తన లక్ష్యం, ధ్యేయమన్నారు. రైతులు నిర్భయంగా పంటలు పండించవచ్చునన్నారు. సియంఆర్ ద్వారా కొనుగోలు కేంద్రాలతో పండించిన పంటకు గిట్టుబాటుధర కల్పిస్తామన్నారు. సంవత్సరం రోజుల్లో డియం, డిఆర్ ఛానల్‌ద్వారా నీరు అందిస్తామన్నారు. టిడిపి రాష్ట్రకార్యదర్శి పమిడి రవికుమార్‌చౌదరి, దగదర్తి మండల అద్యక్షులు అల్లం హనుమంతరావు, టిడిపి, బిజెపి, జనసేన నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉలవపాడు పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ కృష్ణకాంత్

### - సమన్వయంతో విధులు నిర్వహించాలి



**ఉలవపాడు, నవంబర్ 23, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ శనివారం ఉలవపాడు పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించి పెండింగ్లో ఉన్న కేసులను పరిశీ లించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని ఏమైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలతో న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ వాటిని పరిష్కరించే విధంగా పని చేయాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలని సూచించారు. కోడిపందాలు, జూదం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహించే అధికారుల సిబ్బందిని వ్యక్తిగత వారీగా వారి పని సామర్థ్యాన్ని గురించి తెలుసుకున్నారు. ఎవరికి కేటాయించిన విధులను వారిని సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు. విధులు పరంగా ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ డీఎస్పీ శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై అంకమ్మ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ముఖ్యమంత్రిని కలిసిన అడపాల



**విడవలూరు, నవంబర్ 23, ప్రభాతవార్త** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెలపవన్ కళ్యాణ్‌ను సచివాలయ కార్యాలయంలో నెల్లూరు జిల్లా విడవలూరు మండలం పార్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి మండల ఇన్చార్జి అడపాల శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిపంచాయతీ అభివృద్ధి కొరకుకొద్దిసేపు పలు అంశాలపై చర్చించారని ఆయన తెలిపారు.

## మహిళ మంత్రే మహిళలను అవమానపరచటం సరైనది కాదు

### - తక్షణమే మహిళా మంత్రి మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### - వెస్సార్‌సీపీ మహిళా నాయకురాలు డిమాండ్

**కందుకూరు, నవంబర్ 23, ప్రభాతవార్త** శాసనమండలి సమావేశాల్లో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ బీసీ సంక్షేమ చేనేత శాఖా మంత్రి సవితి చేసిన వివాదస్పద వ్యాఖ్యాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, మహిళా లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని కందుకూరు వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం సీనియర్ నాయకురాళ్ళు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శాసన మండలి సాక్షిగా మహిళలను చులకనగా మాట్లాడటం ఒక మహిళా మంత్రిగా సవితకు భావ్యం కాదని, మహిళగా ఉన్నత స్థాయి హోదాలో ఉండి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం అనేది మంచి పద్దతి కాదని హితవు పలికారు. తక్షణమే మహిళా మంత్రి మహిళా లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరుతున్నామని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వర్యులు మహిళా సాధికారిత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను మహిళలని లబ్దిదారులుగా చేసి వారి అభివృద్ధి కోసం పాటుపడ్డారు. మహిళలకు నేరుగా వారి అకౌంట్లోకి డబ్బు జమ చేయడం వలన వారి కుటుంబాలు రాష్ట్రంలో బాగుపడిన సంగతి అందరికి విధితమే. బటన్ నొక్కి మహిళల అకౌంట్లోకి నగదు జమ చేయుట వలన వారు సోమరిపోతులుగా మారారని, యువత, మహిళలు మత్తు పదార్థాలకు బానిసలు అయ్యారని మాట్లాడటం అవివేక చర్య అవుతుంది. మహిళల పట్ల సమాజంలో జరుగుతున్నటువంటి అసమానతలను సరి చేయాల్సిన బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మంత్రి వర్యులు బాధ్యతారాహిత్యంగా మాట్లాడం సరైనది కాదని ఈ చర్య అని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ ప్రకటనలో వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం సీనియర్ నాయకురాలు తలారి ప్రసన్న కుమారి, మాజీ కౌన్సిలర్ షేక్ కరీమునిషా, జేసీఎస్ కన్వీనర్ దేవరకొండ ఆదిలక్ష్మి, వైసీపీ నాయకురాలు తన్నీరు ధరణి తదితరులు ఉన్నారు.

## కార్పొరేషన్ రెవెన్యూ లో భారీగా బదిలీలు

### -రెవెన్యూ ఆఫీసర్ గా ఇనాయతుల్లా

### -ఆర్.ఓ.ల ఇద్దరిని శానిటేషన్ సూపర్వైజర్ గా బదిలీలు

**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 23,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థలో పరిపాలన సౌలభ్యం కోసం రెవెన్యూ విభాగంలోని రెవెన్యూ అధికారులు,రెవెన్యూ ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులను కమిషనర్ సూర్యతేజ శనివారం జారీ చేశారు.ఆర్.ఓ లుగా ఉన్న ఎస్.ఏ.నమద్.వి.రాజేశ్వరిలను హెల్త్ సెక్షన్ శానిటరీ సూపర్వైజర్ లుగా బదిలీ చేశారో.మరో ఆర్.ఓ పి.శ్రీనివాసులను రెవెన్యూ విభాగం సూపరింటెండెంట్ గా బదిలీ చేశారు.మేనేజర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న హెచ్.ఇనాయతుల్లాకు అదనంగా రెవెన్యూ అధికారిగా నియమించారు.రెవెన్యూ ఇన్స్పెక్టర్,సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న వి.పద్మావతిని ఇంజనీరింగ్ విభాగానికి సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు.రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లుగా విధులు నిర్వహిస్తున్న సి.హెచ్ కృష్ణంరాజు,కె.కృపాకర్ రావు,ఐ.చిన్న బా బులను హెల్త్ సెక్షన్ లోని శానిటరీ ఇన్స్పెక్టర్ లుగా బదిలీ చేశారు.ఎం.డి.అబ్దుల్ రహీంను జనరల్ ఎస్టాబ్లిష్మెంట్ విభాగం సి 1 గా బదిలీ చేశారు.ఆర్.ఐ లు ఏజసునీల్ కుమార్ ను ఇంజనీరింగ్ సెక్షన్ ఈ2 క్లర్క్ గా,ఎన్.కృష్ణ కిషోర్ ను రెవెన్యూ సెక్షన్లో ఏ 1క్లర్కుగా,సి.హెచ్.రవి ను హెచ్ 3అండ్ 5ఇన్చార్జి గా,ఎస్. అజయ్‌ను టౌన్‌ప్లానింగ్ విభాగం జి 1 క్లర్కుగా,వై.శ్రీనివాసులును టౌన్ ప్లానింగ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీగా బదిలీ చేస్తూ కమిషనర్ ఉత్తర్వులని జారీ చేశారు. రెవెన్యూఇన్స్పెక్టర్ల స్థానంలో జూనియర్‌అసిస్టెంటుగా ఉన్న ఆర్.వంశీనాథ్‌రెడ్డి, టీ.కార్తిక్ రెడ్డి,బి.శ్రీ సందీప్,టి శరత్‌బాబు,ఎస్.శ్రావణ్‌కుమార్,జి. లోకనాథంలను నియమించారు.

## జాఫర్‌సాహెబ్ కాలువ,మైపాడురోడ్డు విస్తరణల్లో అక్రమాలపై చర్యలు చేపట్టాలి



**నెల్లూరు,నవంబరు23 ప్రభాతవార్త–విద్య** నగరంలోని స్థానిక జాఫర్ సాహెబ్ కెనాల్ రివిట్‌మెంట్, మైపాడు రోడ్డు విస్తరణ పనుల్లో చోటుచేసుకున్న అక్రమాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, నెల్లూరు నగర వైకాపా ఇన్‌చార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక జెడీ ్రలో నిర్వహించిన జిలా ్లపరిషత్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని నగరంలోని సమస్యలను నాయకులు , అధికారుల దృష్టికి తీసు కువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు గతంలో తమ వైకాపా ప్రభు త్వ హయాంలో మైపాడు రోడ్డు జాఫర్ సాహెబ్ కెనాల్ ప్రాంతంలో 80 అడు గుల రోడ్డు, కెనాల్ రివిట్మెంట్ , వాకింగ్‌ట్రాక్ , బ్యూటీఫికేషన్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇంకా రివిట్మెంట్ ,వాకింగ్ ట్రాక్ పనులు పెడింగ్‌లో ఎందుకు ఉన్నాయో తెలియజేయ్యాలని, అలాగే అవి ఎప్పుడు పూర్తిచేస్తారో తెలపాలన్నారు. వాకింగ్ ట్రాక్ నిర్మాణం జరిగిన ప్రాంతం ఇరిగేషన్ పరిధిలోనిది కాదా అవునా అనే ప్రశ్నకు సమాదానం చెప్పాలన్నారు. అలాగే ఈ ప్రాంతంలో వాకింగ్ ట్రాక్ లో సుమారు 200 బంకులు ఏర్పాటుచేసేందుకు సన్నాహకాలు చేస్తున్నట్లు వార్తా పత్రికల్లో వచ్చిందని దీనిపై అధికారులు ఎం సమాధానం చెపుతారని ప్రశ్నించారు. ఇందుకు స్పందించిన అదికారులు వెంటనే తనిఖీలుచేసి సమాధానం చెబు తామ ని బదులిచ్చారు. అధికారుల సమాధానాలకు సంతృప్తి చెందిన ఎమ్మెల్సీ నగరం లో జరిగే అన్యాయాలపై తాము పోరాటాలు చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు.

## సచివాలయాన్ని వేధిస్తున్న సిబ్బంది కొరత




**లింగసముద్రం, నవంబర్ 23, ప్రభాతవార్త** తిమ్మారెడ్డిపాలెం సచివాలయంలో సిబ్బంది లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సచివాలయంలో 11 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా ప్రస్తుతం నలుగురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. తిమ్మారెడ్డిపాలెం, గంగపాలెం గ్రామ పంచాయతీలు ఈ సచివాలయం పరిధిలో ఉన్నాయి. వివిధ పనుల కోసం సచివాలయానికి వచ్చే వారు అక్కడ సిబ్బంది లేకపోవడంతో వెనుతిరిగి వెళ్లిపోతున్నారు. ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శి వీఆర్ఓ, సర్వేయర్, పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్, ఏఎన్ఎం, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ పని చేస్తున్న వారు బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్ళడం వల్ల ఖాళీలు ఏర్పడ్డాయి. బదిలీలలో ఇక్కడికి ఎవరు కాపోవడం వలన గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ పని చేస్తున్న మహిళా పోలీసు గత కొంత కాలం నుండి సెలవులో ఉన్నారు. ఇబ్బంది కొత్త కారణంగా సిబ్బంది కొరత కారణంగా పనులు కోసం వెళ్లిన వారికి ఎలాంటి పనులు జరగడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాలకొండరాయునిపాలెం డిజిటల్ అసిస్టెంట్‌ని ఇన్‌ఛార్జీగా వేసినప్పటికి అరకొరగా వస్తున్నారని గ్రామస్తులు చెప్తున్నారు. కరెంట్ బిల్లులు కట్టేందుకు సచివాలయానికి వస్తున్న గ్రామస్తులు ఎవరికి కట్టాలో తెలియక తిరిగి ఇంటికి వెళ్లిపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తిమ్మారెడ్డిపాలెం సచివాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులకు సిబ్బందిని నియమించుకునేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.




రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు సిటీలో కల్చరల్, దర్గా మిట్ట, బార్కస్, నెల్లూరు జిల్లాలోని కొడవలూరు, కొండాపురం, తోటపల్లి గూడూరు మండలాలలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.

సెల్ నెం: 7675867756